రాష్ట్రావతరణ వేడుకలకు పకడ్బందీ ఏర్పాట్లు

సూర్యాపేట, మే 31: రాష్ట్ర అవతరణ వేడుకలకు పకడ్బందీగా ఏర్పాట్లు చేయాలని కలెక్టర్ తేజస్ నంద్‌లాల్ పవర్ అధికారులను ఆదేశించారు. శనివారం కలెక్టరేట్‌లో ఏర్పాట్లను పరిశీలించి అధికారులతో సమావేశం నిర్వహించి మాట్లాడారు. ఎలాంటి లోటుపాట్లకు తావులేకుండా అట్టహాసంగా వేడుకలు జరిగేలా ఆయా శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు ప్రతిబింబించేలా శాఖల వారీగా స్టాల్ ప్రదర్శన ఏర్పాటు చేయాలని చెప్పారు. అమరవీరుల స్థూపం, సభా స్థలి వేడుకను అలంకరించాలన్నారు. కార్యక్రమంలో డీఆర్‌డీవో అప్పారావు, ఏఆర్ డీఎస్‌పీ నరసింహారావు, జిల్లా అధికారులు శ్రీనివాస్‌నాయక్, జగదీశ్‌రెడ్డి, శంకర్, సుదర్శన్‌రెడ్డి, శిరీష, నరసింహారావు, శ్రీనివాస్, రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

వేడుకల ఏర్పాట్లను పరిశీలిస్తున్న కలెక్టర్ తేజస్ నంద్‌లాల్ పవర్

సెల్‌ఫోన్ చోరీల విముక్తికి పోర్టల్

సూర్యాపేట టౌన్, మే 31: జిల్లాలో కొన్ని రోజులుగా పోగొట్టుకున్న రూ.20 లక్షల విలువైన 115 ఫోన్‌లను గుర్తించి రికవరీ చేసి శనివారం జిల్లా పోలీసు కార్యాలయంలో ఎస్పీ నరసింహ బాధితులకు అందజేశారు. ఆయన మాట్లాడుతూ.. సెల్‌ఫోన్ చోరీల నుంచి విముక్తి కల్పించేందుకు డిపార్ట్‌మెంట్ ఆఫ్ టెలీ కమ్యూనికేషన్ పోర్టల్‌ను ఏర్పాటు చేసిందని, ఈ పోర్టల్‌తో ఫలితాలు రాబడుతున్నట్లు చెప్పారు. ఎవరైనా మొబైల్ పోగొట్టుకుంటే ఈ పోర్టల్‌లో నమోదు చేసుకోవాలని, మొబైల్‌ను బ్లాక్ చేసి మీ సేవా ద్వారా దరఖాస్తును సంబంధిత పోలీస్‌స్టేషన్‌లో తెలియజేయాలన్నారు. ఐటీకోర్, పోలీస్టేషన్‌ల సిబ్బందిని ఆయన అభినందించారు.

బాధితురాలికి ఫోన్ అందజేస్తున్న ఎస్పీ నరసింహ తదితరులు

కార్యక్రమంలో ఏఎస్పీ రవీందర్‌రెడ్డి, డీఎస్పీ ప్రసన్నకుమార్, ఎస్‌బీ ఇన్‌స్పెక్టర్ నాగభూషణరావు, సీసీఎస్ ఇన్‌స్పెక్టర్ శివకుమార్, రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

డ్రగ్స్ నిర్మూలన సామాజిక బాధ్యత

డ్రగ్స్ నిర్మూలన ప్రతిఒక్కరి బాధ్యత అని జిల్లా ఎస్పీ నరసింహ అన్నారు. శనివారం జిల్లా పోలీసు కార్యాలయంలో డ్రగ్స్ నిర్మూలనపై అవగాహన పోస్టర్‌ను ఆవిష్కరించి మాట్లాడారు. ఏఎస్పీ రవీందర్‌రెడ్డి, డీఎస్పీ ప్రసన్నకుమార్, ఎస్‌బీ ఇన్‌స్పెక్టర్ నాగభూషణరావు, సీసీఎస్ ఇన్‌స్పెక్టర్ శివకుమార్, సిబ్బంది ఉన్నారు.

ధూమపానంతో ఆరోగ్యానికి చేటు

సూర్యాపేట, మే 31 : ధూమపానం అనేక ఆరోగ్య సమస్యలకు కారణమని జిల్లా వైద్యాధికారి డాక్టర్ చంద్రశేఖర్ అన్నారు. శనివారం ప్రపంచ ధూమపాన వ్యతిరేక దినోత్సవంలో భాగంగా స్థానిక అంబేద్కర్‌నగర్ అర్బన్ ఆరోగ్య కేంద్రంలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ.. క్యాన్సర్ లాంటి ప్రమాదకర జబ్బులు వస్తాయని చెప్పారు. ఈ సమావేశంలో డిప్యూటీ డీఎంహెచ్‌వో డాక్టర్ జయమనోరి, డాక్టర్ నజియా, డాక్టర్ కీసర అశ్రీత, డాక్టర్ నాగరాజు, డాక్టర్ రమ్య తదితరులు పాల్గొన్నారు.

ప్రతిజ్ఞ చేయిస్తున్న డీఎంహెచ్‌వో డాక్టర్ చంద్రశేఖర్

గరిడేపల్లి, మే 31: మండల కేంద్రంలో స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో పొగాకు వ్యతిరేక దినోత్సవాన్ని నిర్వహించి మండల వైద్యాధికారి డా వి.నరేష్ ప్రజలకు అవగాహన కల్పించారు. మాజీ ఎంపీటీసీ పెండెం వీరయ్య, పీహెచ్‌ఎన్ శారద, రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ ప్రవీణ్, సూపర్‌వైజర్ అంజయ్య గౌడ్, కృష్ణ, నాగేశ్వరరావు, ఏఎన్ ఎంలు కవిత, అంజలి, బాలకృష్ణ, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

భూసార ఫలితాల ఆధారంగా ఎరువులు వాడాలి

మేళ్లచెరువు, మే 31 : భూసార పరీక్షాల ఫలితాల ఆధారంగానే ఎరువులు వాడితే అధిక దిగుబడులు వస్తాయని గడ్డిపల్లి కేవీకే శాస్త్రవేత్త ఎ.కిరణ్ అన్నారు. శనివారం వికసిత్ కృషి సంకల్ప అభియాన్‌లో భాగంగా స్థానిక రైతువేదికలో వానకాలం పంటల సాగు యాజమాన్య పద్ధతులపై అవగాహన కల్పించారు. భూసార పరీక్షకి మట్టిని సేకరించే విధానం, వివిధ రకాల జీవన ఎరువుల వాడటం వల్ల ఉపయోగం, వాడకంలో రైతులకు కలిగే లాభాలను వివరించారు. ఎరువులు ఒకే దఫా కాకుండా మూడు నాలుగు దఫాలుగా ఉపయోగించాలన్నారు. అధిక దిగుబడి వచ్చే విత్తన రకాలను, నూతన సాంకేతిక పరిజ్ఞానం, యంత్రీకరణ, డ్రోన్ వినియోగం, వివిధ పంటల్లో చీడపీడలు, యజమాన్య పద్ధతులు తదితర అంశాలపై అవగాహన కలిగి ఉండాలన్నారు. వ్యవసాయ వరి పరిశోధన స్థానం సైంటిస్ట్ డాక్టర్ వి. మానస, వ్యవసాయ అధికారి పద్మ, ఏఈవోలు నరేష్, అధికారులు తదితరలు ఉన్నారు.

రైతులకు అవగాహన కల్పిస్తున్న శాస్త్రవేత్త, చిత్రంలో అధికారులు

ఆత్మకూర్.ఎస్, మే 31 : మండలంలోని గట్టికల్‌లో వికసిత్ కృషి సంకల్ప అభియాన్‌లో భాగంగా వానకాలం పంటల సాగు యాజమాన్య పద్ధతులపై అవగాహన కల్పించారు. భూసార పరీక్షకు మట్టిని సేకరించే విధానం, వివిధ రకాల జీవన ఎరువుల వాడటం వల్ల కలిగే లాభాలను తెలిపారు. కేవీకే గడ్డిపల్లి సీనియర్ సైంటిస్ట్ హెడ్ ఇంచార్జి డి.నరేష్, భారతీయ వ్యవసాయ వరి పరిశోధన స్థానం ప్రిన్సిపల్ సైంటిస్ట్ డాక్టర్ హెచ్.పద్మావతి, మండల వ్యవసాయ అధికారిణి దివ్య, వ్యవసాయ విస్తరణ అధికారులు లక్ష్మి ప్రసన్న, కార్యదర్శి కల్పన, రైతులు తదితరులు పాల్గొన్నారు.

• పొంచి ఉన్న ప్రమాదం

మేళ్లచెర్వు–కోదాడ రహదారిలో మండల పరిధిలోని కందిబండ శివారులో ఉన్న వంతెన గతేడాది చివరలో కురిసిన భారీ వర్షాలకు కూలింది. నిత్యం రద్దీగా ఉండే ఈ దారిలో వాహనాల రాకపోకల కోసం వంతెన పక్కన డైవర్షన్ రోడ్డు ఏర్పాటు చేశారు. ఈ రోడ్డు పక్కన రెయిలింగ్ లేకపోవడంతో వేగంగా వచ్చే వాహనాలు అదుపు తప్పి ప్రమాదాలు చోటుచేసుకుంటున్నాయి. ఇటీవల కాలంలో కారు, ఆటో పడిపోవడంతో పాటు ద్విచక్రవాహనంపై వస్తున్న వ్యక్తి కింద పడి ప్రాణాలు కోల్పోయాడు. వంతెన పనులు త్వరితగతిన పూర్తి చేసి ప్రమాదాలను నివారించాలని స్థానికులు కోరుతున్నారు. –మేళ్లచెర్వు

సమావేశంలో మాట్లాడుతున్న పెన్షనర్ల సంఘం జిల్లా అధ్యక్షుడు సుదర్శన్‌రెడ్డి

రాయితీలు వెంటనే చెల్లించాలి

నేరేడుచర్ల, మే 31 : రాష్ట్ర ప్రభుత్వం పెన్షనర్లకు, ఉద్యోగులకు చెల్లించాల్సిన రాయితీలను వెంటనే చెల్లించాలని పెన్షనర్ల సంఘం సూర్యాపేట జిల్లా అధ్యక్షుడు నాగిరెడ్డి సుదర్శన్ రెడ్డి డిమాండ్ చేశారు. శనివారం నేరేడుచర్లలో నిర్వహించిన సామూహిక జన్మదిన వేడుకలు, ఇటీవల కోదాడలో నిర్వహించిన పెన్షనర్ల రాష్ట్రస్థాయి క్రీడా పోటీల్లో గెలుపొందిన క్రీడాకారులను సన్మానించిన సందర్భంగా ఏర్పాటు చేసిన సమవేశంలో మాట్లాడారు. పెండింగ్‌లో ఉన్న మొత్తం 5 డీఏలు చెల్లించాలన్నారు. తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం లోపు కనీసం రెండు డీఏలు చెల్లించాలని కోరారు. వేతనాలు తప్ప ఏ రాయితీలు చెల్లించడం లేదని ఆరోపించారు. ఈహెచ్‌ఎస్ కార్డుల ద్వారా ఉచిత వైద్యం అందడం లేదన్నారు. కార్పొరేట్ ఆస్పత్రులకు ప్రభుత్వం ఈహెచ్‌ఎస్ కార్డుల బిల్లులు చెల్లించకపోవడం వల్ల వైద్య సేవలు అందించడం లేదని తెలిపారు. తమ వేతనం నుంచి ఒక శాతం ప్రభుత్వం ఇంకో శాతం కలుపుకొని బీమా కంపెనీ సహకారంతో హెల్త్‌కార్డులు అందజేయాలని కోరారు. సమావేశంలో జిల్లా కౌన్సిల్ సభ్యుడు చంద్రశేఖర్ రావు, నేరేడుచర్ల పెన్షనర్ల సంఘం అధ్యక్షుడు చింతకుంట్ల పూర్ణచంద్రారెడ్డి, సత్యనారాయణ, బుద్దారెడ్డి, చావా వీరభద్రరావు, ఎంఎస్ ఎన్ రాజు, వీరారెడ్డి, శ్రీరాంరెడ్డి, సుందరయ్య తదితరులున్నారు.

రామచంద్రరావుకు వినతిపత్రం అందజేస్తున్న మాజీ సర్పంచులు

పెండింగ్ బిల్లులు తక్షణమే చెల్లించాలి

అనంతగిరి, మే 31: గతంలో గ్రామాల్లో చేసిన అభివృద్ధి పనుల పెండింగ్ బిల్లులను తక్షణమే విడుదల చేయాలని తాజా మాజీ సర్పంచులు ఎంపీడీవో కార్యాలయంలో ఇంచార్జి ఎంపీడీవో రామచంద్రరావుకు శనివారం వినతిపత్రం అందజేశారు. వారు మాట్లాడుతూ.. మండల వ్యాప్తంగా సుమారు మూడు కోట్ల రూపాయల బిల్లులు రావాల్సి ఉందన్నారు. చేసిన అప్పులకు వడ్డీ చెల్లించలేక ఇబ్బందులు పడుతున్నామని వాపోయారు. పదవీకాలం ముగిసి ఏడాదిన్నరైనా పెండింగ్ బిల్లులు చెల్లించకపోవడం దారుణమని విచారం వ్యక్తం చేశారు. తక్షణమే చెల్లించి ఆదుకోవాలని మాజీ సర్పంచులు డిమాండ్ చేశారు.

మాట్లాడుతున్న తహసీల్దార్ ప్రకాశ్‌రావు

దళారుల పట్ల అప్రమత్తత అవసరం

చివ్వెంల, మే 31: ప్రజలు వివిధ రకాల పనుల నిమిత్తం ప్రభుత్వ కార్యాలయాలకు వచ్చిన సందర్భాల్లో అధికారులను నేరుగా కలవాలని.. దళారులను నమ్మి మోసపోవద్దని తహసీల్దార్ ప్రకాశ్‌రావు అన్నారు. శనివారం మండల పరిధిలోని వట్టి ఖమ్మం పహాడ్‌లో పౌరహక్కుల దినోత్సవంలో పాల్గొని మాట్లాడారు. దళారుల పట్ల ప్రజలు అప్రమత్తంగా వ్యవహరించాలన్నారు. కార్యక్రమంలో ఎంపీవో దయాకర్, ఆర్ఐ శ్రీను, పంచాయతీ కార్యదర్శి, సిబ్బంది పాల్గొన్నారు.

శాస్త్రోక్తంగా నృసింహుడి నిత్య కల్యాణం

మఠంపల్లి, మే 31 : మండలంలోని మట్టపల్లి లక్ష్మీనరసింహస్వామి క్షేత్రంలో ఆలయ అర్చకులు నృసింహుడికి నిత్యకల్యాణం శాస్త్రోక్తంగా నిర్వహించారు. స్వామివారిని పట్టువస్త్రాలతో అలంకరించి ప్రత్యేక పూజలు చేశారు. కార్యక్రమాల్లో ఆలయ అనువంశిక ధర్మకర్త చెన్నూరు మట్టపల్లిరావు, విజయ్ కుమార్, ఈవో సిరికొండ నవీన్, ఆలయ అర్చకులు, సిబ్బంది, భక్తులు పాల్గొన్నారు.

దుర్గాప్రసాద్‌కు వినతిపత్రం అందజేస్తున్న కూలీలు

ఉపాధి కూలీలకు పెండింగ్ వేతనాలు చెల్లించాలి

హుజూర్‌నగర్ రూరల్, మే 31 : ఉపాధి కూలీలకు పెండింగ్ వేతనాలు చెల్లించాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు పోసనబోయిన హుస్సేన్ డిమాండ్ చేశారు. శనివారం ఎంపీడీవో కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. అనంతరం సీనియర్ అసిస్టెంట్ దుర్గా ప్రసాద్‌కు వినతిపత్రం అందజేశారు. మోదీ ప్రభుత్వం ఉపాధి హామీ చట్టాన్ని నిర్వీర్యం చేసేందుకు కుట్ర చేస్తుందని ఆరోపించారు. 200 రోజులు పనిదినాలు కల్పించి రోజుకు రూ.600 వేతనం ఇవ్వాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు శీలం శ్రీను, అన్నపునేని మాధవరావు, ఉపాధి కూలీలు పాల్గొన్నారు.

సమ్మేళనంలో పాల్గొన్న ఉపాధ్యాయులు, పూర్వ విద్యార్థులు

పాలకవీడులో అపూర్వ సమ్మేళనం

పాలకవీడు, మే31: మండలకేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శనివారం 1996–97 పదో తరగతి చదివిన పూర్వ విద్యార్థుల అపూర్వసమ్మేళనం జరిగింది. నాటి గురువులను శాలువాలతో సత్కరించారు. చిన్ననాటి అనుభవాలను, అనుభూతులను నెమరువేసుకొన్నారు. ఎంఈవో కాటయ్య, నాటి ఉపాధ్యాయులు మువ్వా రామారావు, మందపూడి వీరభద్రశర్మ, సుధాకర్, జగన్నాథం, పూర్వ విద్యార్థులు వీరభద్రం, కమలాకర్‌రెడ్డి, వీరారెడ్డి, రజనీసత్యనారాయణ ఉన్నారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్
NAMASTHE TELANGANA CLASSIFIEDS

అర్జంటుగా కావలెను
Part time/full time jobs PMCCS SVE ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీలో పనిచేయుటకు ఉత్సాహవంతులైన యువతీ, యువకులు కావలెను. అర్హత:Inter/Degree, Cont:9010925134, 8688689268.

FINANCE
★Project Finance... MSME, CGTSME, Seed Funding, Private Equity, Venture Capital, Laisoning Services @ KPHB. 7032631468.
NT-350515-All

WANTED
★AN Infra DVLP సంస్థలో పని చేయుటకు మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్స్, టీమ్స్ కావలెను. యాదాద్రి సమీపంలో వెంచర్లకు @ రాక్‌టౌన్ కాలనీ, అలకాపురి, L.B.Nagar, హైదరాబాద్. సంప్ర: 9989747788.
NT-325337-All

PLOT FOR SALE
★సాగర్ హైవే, విజయవాడ హైవేలలో తక్కువ ధరలో అపార్ట్‌మెంట్ ప్లాట్లు, Indp. ప్లాట్లు & ఓపెన్ ప్లాట్లు HMDA/DTCP అప్రూవల్ LRS గల ప్లాట్లు కలవు. 9603444402.
NT-331100

LOST
★I, ADIMALLA PARUSHURAM, Resident of 2-177/2, Mupparam, Nidamanoor, Nalgonda, have Lost My Passport, Passport No. M7952031, issued at Hyderabad on 08/04/2015. If found, please Contact: 9902064242.
NT-12141

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

డ్రైవింగ్‌పై అవగాహన కల్పిస్తున్న ట్రాఫిక్ ఎస్ఐ సాయిరాం

మైనర్లు వాహనాలు నడిపితే కేసులే..

సూర్యాపేటటౌన్, మే 31: మైనర్లు వాహనాలు నడుపుతూ పట్టుబడితే కేసులు తప్పవని సూర్యాపేట పట్టణ ట్రాఫిక్ ఎస్ఐ సాయిరాం హెచ్చరించారు. శనివారం పట్టణ ట్రాఫిక్ పోలీస్‌స్టేషన్ ఆవరణలో మైనర్ల డ్రైవింగ్, సెల్‌ఫోన్ డ్రైవింగ్, రాంగ్‌రూట్, ట్రిబుల్ డ్రైవ్ చేస్తూ పట్టుబడిన మైనర్ల తల్లిదండ్రులకు, వాహన చోదకులకు అవగాహన కల్పించి మాట్లాడారు. సెల్‌ఫోన్ మాట్లాడుతూ డ్రైవింగ్ చేయడం, హెల్మెట్, కాలుష్య నియంత్రణ నిబంధనలు పాటించకపోవడం వంటి వాటిపై కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. మైనర్లకు వాహనాలు ఇస్తే మైనర్లతో పాటు వాహన యజమానులు, మైనర్ల తల్లిదండ్రులపై కేసులు చేస్తామని హెచ్చరించారు. రోడ్డు భద్రత అందరి బాధ్యతని అన్నారు. ట్రాఫిక్ ఏఎస్ఐ కర్ణం నగేష్‌వర్మ, కానిస్టేబుల్ వడ్డె సుదర్శన్ తదితర సిబ్బంది ఉన్నారు.

పెన్షనర్స్ భవనంలో జన్మదిన వేడుకల్లో విశ్రాంత ఉద్యోగుల సంఘం నేతలు

వృద్ధాప్యాన్ని సంతోషంగా గడపాలి

కోదాడటౌన్, మే 31: రాష్ట్రంలో కోదాడ విశ్రాంత ఉద్యోగుల సంఘం అనేక సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ ఆదర్శంగా నిలుస్తుందని ఆ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు రావెళ్ల సీతారామయ్య అన్నారు. శనివారం కోదాడలో 26వ జన్మదిన వేడుకలను కోదాడ యూనిట్ అధ్యక్షుడు వేనేపల్లి శ్రీనివాసరావు అధ్యక్షతన విశ్రాంత ఉద్యోగుల పుట్టినరోజు వేడుకలను సామూహికంగా కేక్ కట్ చేసి ఘనంగా నిర్వహించారు. వారు మాట్లాడుతూ.. ప్రతి ఒక్కరు ఆనందంగా ఉంటూ ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించాలన్నారు. అనంతరం శాలువా మెమెంటోతో ఘనంగా సన్మానించారు. రఘువరప్రసాద్, విద్యాసాగర్, పొట్ట జగన్మోహన్‌రావు, అమృతరెడ్డి, వరప్రసాద్, భిక్షం తదితరులు పాల్గొన్నారు.

నర్సరీల్లో మొక్కలు సిద్ధం చేయాలి

నూతనకల్, మే 31: గ్రామాల్లో మొక్కలు నాటేందుకు నర్సరీలోని మొక్కలు సిద్ధం చేయాలని ఎంపీడీవో సునీత అన్నారు. శనివారం మండల పరిధిలోని బిక్కుమల్ల గ్రామంలో నర్సరీని ఆమె పరిశీలించి మాట్లాడారు. వానకాలం సీజన్ ప్రారంభం కావడంతో మొక్కలు నాటేందుకు ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో ఏపీవో శ్రీరాములు, పంచాయతీ కార్యదర్శి ఉమేష్ తదితరులు పాల్గొన్నారు.


హైదరాబాద్‌లో ప్రథమ బహుమతి అందుకుంటున్న బీబీ రెడ్డి శ్రీకర్

ఇస్రో యువ వైజ్ఞానిక పోటీల్లో
శ్రీకర్‌కు ప్రథమ బహుమతి

చివ్వెంల, మే 31: హైదరాబాద్‌లో ఈనెల 19 నుంచి 30 వరకు ఇస్రో నిర్వహించిన యువ వైజ్ఞానిక పోటీల్లో సూర్యాపేట మున్సిపాలిటీ పరిధిలోని ఎంఎస్ఆర్ సెంట్రల్ స్కూల్ పదో తరగతి విద్యార్థి బీబీ రెడ్డి శ్రీకర్ యూజ్ ఆఫ్ జియో ఏఐ ఇన్ శాటిలైట్ డేటా అనాలిసిస్ పోటీల్లో ప్రథమ బహుమతి సాధించినట్లు పాఠశాల కరస్పాండెంట్ కొల్లు శ్రీనివాస్ శనివారం తెలిపారు. శ్రీకర్‌ను కరస్పాండెంట్ శ్రీనివాస్, ఉపాధ్యాయులు అభినందించారు.

జీలుగ విత్తనాలను పంపిణీ చేస్తున్న డీసీసీబీ డైరెక్టర్ దొండపాటి అప్పిరెడ్డి

జీలుగ విత్తనాలను సద్వినియోగం చేసుకోవాలి

డీసీసీబీ డైరెక్టర్ దొండపాటి అప్పిరెడ్డి

నేరేడుచర్ల, మే 31 : రాష్ట్ర ప్రభుత్వం సబ్సిడీపై సరఫరా చేసే జీలుగు విత్తనాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని డీసీసీబీ డైరెక్టర్ దొండపాటి అప్పిరెడ్డి అన్నారు. శనివారం స్థానిక పీఏసీఎస్‌లో జీలుగు విత్తనాల పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 30 కిలోల జీలుగు విత్తనాలను 50శాతం సబ్సిడీ పోను 2100 ధరకు చెల్లించాలని కోరారు. జీలుగు విత్తనాలు కావాల్సిన రైతులు తమ పట్టాపాస్ పుస్తకం జిరాక్స్, ఆధార్ కార్డు జిరాక్స్ తీసుకోని స్థానిక వ్యవసాయ కార్యాలయం వద్ద పర్మిట్ నెంబర్ రాయించుకోని పీఏసీఎస్‌కు వచ్చి తీసుకోవాలని కోరారు. కార్యక్రమంలో ఏఓ జావిద్, పీఏసీఎస్ సీఈఓ శ్రీను, రైతులు తదితరులు ఉన్నారు.

భూ వివాదం కేసుల్లో నిందితుల రిమాండ్

తుంగతుర్తి, మే 31 : భూ తగాదాలను శాంతియుతంగా పరిష్కరించుకోవాలని తుంగతుర్తి సీఐ నరసింహారావు సూచించారు. భూ తగాదాల్లో పలువురిని రిమాండ్ చేసినట్లు చెప్పారు. ఆయన వివరాల ప్రకారం.. తుంగతుర్తి మండల పరిధిలోని గొట్టిపర్తి గ్రామ రెవెన్యూ శివారులోని సర్వే నెంబర్ 271లో ఎకరంన్నర భూమికి సంబంధించి రెండు కుటుంబాల మధ్య విభేదాలున్నాయి. ఇటీవల బానోతు బాలు అతని కుమారుడు ప్రతాప్ సంబంధిత భూమి తమదని.. కూలీవారిని తీసుకొని వెళ్లి ఆ భూమిలో హద్దులు ఏర్పాటు చేస్తుండగా వెంకట్రాం, అతని తమ్ముడు బానోతు శంకర్ భార్య శాంతమ్మ, కొడుకు నరేష్‌లు వెళ్లి పరస్పరం దాడికి పాల్పడ్డారు. బాధితులు బానోతు బాలు ఫిర్యాదు మేరకు బానోతు వెంకట్రాం, బానోతు శంకర్, బానోతు శాంతమ్మ, నరేష్‌పై కేసు నమోదు చేసి రిమాండ్‌కు తరలించినట్లు ఇన్‌స్పెక్టర్ తెలిపారు. మానాపురం శివారులో లకావత్ రమ భర్త, ఇద్దరు కూతుళ్లకు భూ వివాదంలో గొడవ జరిగింది. ఇద్దరు తమ్ముళ్లు, చిన్న అల్లుడు, పెద్ద కూతురు అందరూ కలిసి రమపై దాడి చేసి గాయపర్చారు. రమకు, ఆమె అక్క వీరమ్మకు గాయాలు కాగా సూర్యాపేట ప్రభుత్వ హాస్పిటల్‌లో చికిత్స పొందుతున్నారు. రమ ఫిర్యాదు మేరకు దాడి చేసిన వారిపై కేసు నమోదు చేసి శనివారం బానోతు హరిసింగ్, బానోతు బిక్కు, వాంకుడోతు అమన్‌కుమార్, ముగ్గురిని అరెస్టు చేసి న్యాయమూర్తి ఎదుట హాజరుపర్చగా రిమాండ్ విధించారు. ఎస్సై క్రాంతికుమార్ ఉన్నారు.

సీసీ కెమెరాల ధ్వంసం

నడిగూడెం, మే 31: మండల కేంద్రంలోని కేఎల్ఎన్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో శుక్రవారం కొందరు గుర్తు తెలియని వ్యక్తులు మూడు సీసీ కెమెరాలను ధ్వంసం చేసినట్లు కళాశాల ప్రిన్సిపాల్ విజయనాయక్ తెలిపారు. ఇటీవల ఇంటర్ వార్షిక పరీక్షల పర్యవేక్షణ కోసం ఇంటర్ బోర్డు కళాశాల ఆవరణలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. స్థానిక పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేసినట్లు చెప్పారు.

'టీయూసీఐ మహాసభను విజయవంతం చేయండి'

సూర్యాపేటటౌన్, మే 31: హుజూర్‌నగర్‌లో జూన్ 11న జరిగే ట్రేడ్ యూనియన్ సెంటర్ ఆఫ్ ఇండియా జిల్లా ప్రథమ మహాసభను విజయవంతం చేయాలని టీయూసీఐ జిల్లా అధ్యక్షులు సయ్యద్ హుస్సేన్ కార్మికులకు పిలుపునిచ్చారు. శనివారం జిల్లా కేంద్రంలో ఆయన మాట్లాడారు. ప్రధాని మోదీ కార్మిక చట్టాలను నీరుగార్చే ప్రయత్నం చేస్తున్నాడని ఆరోపించారు. గోగుల వీరబాబు, ఎస్.కె.వాజిద్, ఎస్‌కె సయ్యద్, గులాం హుస్సేన్, రజాక్ తదితరులు పాల్గొన్నారు.

విద్యుదాఘాతంతో ఆయుర్వేదిక్ దుకాణం దగ్ధం

సూర్యాపేట టౌన్, మే 31 : విద్యుదాఘాతంతో ఆయుర్వేదిక్ దుకాణం దహనమైన ఘటన సూర్యాపేట జిల్లా కేంద్రంలోని పూల సెంటర్ సమీపంలో శనివారం చోటు చేసుకుంది. బాధితుడు, స్థానికుల వివరాల ప్రకారం.. తెడ్డ ప్రవీణ్‌కు చెందిన దుకాణంలో శనివారం విద్యుదాఘాతం జరిగింది. ఫైర్ అధికారులు వచ్చి మంటలను ఆర్పివేశారు. సుమారు రూ. 25 లక్షల వరకు నష్టం వాటిల్లిందని బాధితుడు వాపోయాడు.

ముగ్గురికి గాయాలు

చివ్వెంల, మే 31: ఉండ్రుగొండ శివారులో జాతీయ రహదారి 65పై శనివారం జరిగిన రోడ్డు ప్రమాదంలో ముగ్గురికి గాయాలైనట్లు స్థానికులు తెలిపారు. ఉండ్రుగొండకు చెందిన దాసరి లింగయ్య, అంబటి కోటయ్య, దోనేటి కార్తిక్ ద్విచక్ర వాహనంపై ఉండ్రుగొండ నుంచి సూర్యాపేటకు వెళ్తుండగా వెనుక నుంచి సూర్యాపేట వైపునకు వస్తున్న ఆటో ఢీకొట్టింది. దీంతో ముగ్గురికి గాయాలయ్యాయి. తమకు ఫిర్యాదు అందలేదని ఎస్ఐ మహేశ్వర్ తెలిపారు.

పిట్టల శ్రీను ఇంటిపై యువకుల దాడి

మునగాల, మే 31 : మండల కేంద్రానికి చెందిన పిట్టల శ్రీను ఇంటి పై యువకులు మూకుమ్మడి దాడి చేసి పలువురిని గాయపరచడమే గాకుండా పోలీసులతో గలాటాకు దిగిన ఘటన శనివారం చోటు చేసుకుంది. స్థానికుల వివరాల ప్రకారం... మండలంలోని నారాయణగూడెంకు చెందిన ఓ వ్యక్తి మునగాలకు చెందిన యువతిని 4 నెలల క్రితం ప్రేమ వివాహం చేసుకున్నాడు. యువతి తల్లిదండ్రులకు మద్దతుగా పెద్ద మనిషిగా వచ్చి మాట్లాడిన పిట్టల శ్రీను కుటుంబంపై యువకుడి తరపు స్నేహితులు కక్ష పెంచుకున్నారు. మద్యం మత్తులో మునగాలకు వచ్చి పిట్టల శ్రీను ఇంటిపై మూకుమ్మడి దాడి చేశారు. ఇంట్లో ఉన్న మహిళలను గాయపరిచారు. పోలీసులు వచ్చి యువకులను పోలీస్ స్టేషన్‌కు తరలించారు. గొడవకు దిగిన యువకుల్లో ఒకరు రైల్వే కానిస్టేబుల్, ఒకరు జవాన్‌తో పాటు మరికొంత మంది ఉన్నట్లు తెలిసింది.